TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 162 | ఆదివారం 25 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



అభిజీత్ దీప్కే లాంటి వాళ్లు

## వస్తారు.. సీజేపీ నేతపై పీయూష్ గోయల్ వ్యాఖ్యలు..

విదేశాల్లో ఉన్న భారతీయ ప్రతిభావంతులను స్వదేశానికి తిరిగి రప్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. జర్మనీలోని బెర్లిన్‌లో భారతీయ పరిశోధకులు, విద్యార్థులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిధులతో విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించే అంశాన్ని ప్రస్తావిస్తూ, సీజేపీ నేత అభిజీత్ దీప్కే పేరును ప్రస్తావించారు విదేశాల్లో ఉన్న ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలు, పరిశోధకులను తిరిగి స్వదేశానికి రప్పించేందుకు చైనా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని పీయూష్ గోయల్ వివరించారు.

2



అమెరికాలో గ్యాంగ్‌స్టర్లు అరెస్ట్..

## భారత్‌కు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు..

భారత్‌లో పలు హత్యలు, కిడ్నాప్‌లకు పాల్పడిన గ్యాంగ్‌స్టర్లు హిమాంశు భావు, నీరజ్ ఫరీద్‌పురియా పట్టుబడ్డారు. అమెరికాలోని లాస్ వేగాస్‌లో అక్టోబర్ 22న వారిద్దరినీ ఆ దేశ పోలీసులు అరెస్టు చేశారు. హర్యానా స్పెషల్ టాస్క్‌ఫోర్స్ (ఎస్టీఎఫ్) అందించిన సమాచారంతో నిందితులను అమెరికా అధికారులు అదుపులోకి తీసుకున్నారుహర్యానాలోని రోహ్‌తక్ ప్రాంతానికి చెందిన హిమాంశు భావుపై హర్యానా, ఢిల్లీ పోలీసులు పలు తీవ్రమైన కేసులు నమోదు చేశారు. హర్యానా నుంచి ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ వరకు అతని నేర సామ్రాజ్యం విస్తరించింది.

2



సల్మాన్ ఒక్కడే అసలైన టైగర్..

## టైగర్ ష్రాఫ్‌పై దాడికి ఈ ప్రశంసే కారణమా..

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌పై జరిగిన కాల్పుల ఘటనలో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. నటుడు సల్మాన్ ఖాన్‌ను ప్రశంసిస్తూ గతంలో టైగర్ ష్రాఫ్ చేసిన వ్యాఖ్యలు కూడా దాడికి ఒక కారణమని నిందితుల్లో ఒకరు విచారణలో వెల్లడించినట్లు తెలుస్తోంది. 2022లో ఓ సినిమా ప్రచార కార్యక్రమంలో సల్మాన్ ఖాన్‌ను చిత్ర పరిశ్రమలో అసలైన టైగర్‌గా అభివర్ణిస్తూ టైగర్ ష్రాఫ్ మాట్లాడాడని, అందుకే అతడిని టార్గెట్ చేసుకున్నామని నిందితుడు చెప్పినట్లు సమాచారం. సల్మాన్ ఖాన్‌తో సన్నిహితంగా ఉండటం వల్లే టైగర్ ష్రాఫ్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు గతంలోనే లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు చెందిన వ్యక్తి ఓ ఆడియో సందేశంలో పేర్కొన్నాడు.



2 లో..

నిరసనలను వాయిదా

# వేయండి..

- రాహుల్ గాంధీకి ఢిల్లీ వ్యాపారుల విజ్ఞప్తి
- ఆందోళనల వల్ల తమకు అక్షరాలా

పది వేల కోట్ల రూపాయల నష్టం

- అక్టోబర్‌లో జరిగిన నిరసనల వల్ల

వ్యాపారులకు రూ.3000 కోట్ల మేర నష్టాలు

- ఈ కార్యక్రమాలను నవంబర్ 10 తరువాత చేపట్టాలి

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో ఇండి కూటమి తలపెట్టనున్న నిరసన కార్యక్రమాలను వాయిదా వేయాలని కోరుతూ ఢిల్లీ వ్యాపారులు.. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. పండగ సీజన్‌లో ఈ ఆందోళనలు నిర్వహించడం వల్ల తమకు అక్షరాలా పది వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు వ్యాపారుల తరఫున ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ).. నిరసనలు వాయిదా వేయాలని విజ్ఞప్తి చేసింది. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్షాలు నిరసనకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.



కమీషన్ల కోసం కక్కుర్తిపడి

## కాళేశ్వరం కట్టారు: మంత్రి ఉత్తమ్ కుమార్



2

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ పార్టీ పదేపదే అబద్ధాలు చెబుతోందని నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో నీటిపారుదల వ్యవస్థను గత ప్రభుత్వం నాశనం చేసిందని మంత్రి దుయ్యబట్టారు. 'బీఆర్ఎస్ కమీషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి పూనుకుంది. ఉద్దేశపూర్వకంగానే ప్రాణహిత చేవెళ్ల నుంచి మేడిగడ్డకు మార్చారు. ప్రాజెక్ట్ వ్యయాన్ని 37వేల కోట్ల నుంచి లక్షన్నర కోట్లకు పెంచారు. వాళ్ళు కట్టిన ప్రాజెక్ట్ వాళ్ల హయాంలోనే కూలిపోయినా.. ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు.



2

## ఎల్ నినో, కరవుపై బీఆర్ఎస్ విమర్శలకు కాంగ్రెస్ నేతల కౌంటర్..

నా చిన్నతనంలో

## అన్యాయాలను చూడలేకే నక్సలైట్ అయ్యా: మంత్రి సీతక్క



2

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. స్త్రీల రాజకీయ ఎదుగుదలలో ఎన్నో సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. ఆయా సమస్యలకు భయపడ కుండా వాటిని అధిగమించి వనితలు ఉన్నత స్థానాల్లోకి చేరుకోవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కోటా నీలిమ, పెద్దఎత్తున మహిళ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు.

ఆ పరీక్షను వాయిదా వేయాలి.. సీఎం

## రేవంత్‌కు హరీశ్‌రావు లేఖ

2



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఈరోజు (శనివారం) బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఇంజినీరింగ్ విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయొద్దని సూచించారు. నవంబర్ 6వ తేదీన జరగనున్న టీజీపీఎస్సీ ఏఈఈ పరీక్షను వెంటనే వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ జీజు, టీజీపీఎస్సీ ఏఈఈ పరీక్షలు ఒకే తేదీలో ఉండటంతో వేలాది మంది తెలంగాణ ఇంజినీరింగ్ అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని తెలిపారు.

# అభిజీత్ దీప్కే లాంటి వాళ్లు వస్తారు.. సీజేపీ నేతపై పీయూష్ గోయల్ వ్యాఖ్యలు..

**ఇంటర్నెట్ డెస్క్:**

విదేశాల్లో ఉన్న భారతీయ ప్రతిభావంతులను స్వదేశానికి తిరిగి రప్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. జర్మనీలోని బెర్లిన్‌లో భారతీయ పరిశోధకులు, విద్యార్థులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిధులతో విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించే అంశాన్ని ప్రస్తావిస్తూ, సీజేపీ నేత అభిజీత్ దీప్కే పేరును ప్రస్తావించారు విదేశాల్లో ఉన్న ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలు, పరిశోధకులను తిరిగి స్వదేశానికి రప్పించేందుకు చైనా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని పీయూష్ గోయల్ వివరించారు. భారతదేశం కూడా అలాంటి కార్యక్రమాలను పరిశీలించవచ్చని, అయితే ప్రజాస్వామ్య వ్యవస్థలో వాటిని అమలు చేసేటప్పుడు కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. 'మనం ఇలాంటి కార్యక్రమాన్ని చేపడితే, అభిజీత్ దీప్కే లాంటి వాళ్లు వచ్చి విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత కాదా? మనం సొంతంగా ఎందుకు చేసుకోవాలని ప్రశ్నిస్తారు. దురదృష్టవశాత్తూ ఇలాంటి వ్యక్తులు వచ్చి మన ఆలోచనలను గందరగోళానికి గురిచేస్తారు' అని గోయల్ వ్యాఖ్యానించారు,చైనాలో విదేశీ ప్రతిభావంతులను తిరిగి రప్పించే కార్యక్రమాలపై గోయల్ మాట్లాడుతూ, అక్కడి వ్యవస్థకు, భారత ప్రజాస్వామ్యానికి మధ్య తేడా ఉందని పేర్కొన్నారు . చైనాలో ప్రభుత్వ విధానాల దుర్వినియోగంపై ప్రజలు భయపడే పరిస్థితులు ఉండవచ్చని, భారత్‌లో మాత్రం అలాంటి పథకాలను అమలు చేసేటప్పుడు ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. నియంతృత్వానికి, ప్రజాస్వామ్యానికి మధ్య ఉన్న తేడాను గుర్తించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

# అమెరికాలో గ్యాంగ్‌స్టర్లు అరెస్ట్.. భారత్‌కు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు..

**న్యూఢిల్లీ,**

భారత్‌లో పలు హత్యలు, కిడ్నాప్‌లకు పాల్పడిన గ్యాంగ్‌స్టర్లు హిమాంశు భావు, నీరజ్ ఫరీద్‌పురియా పట్టుబడ్డారు. అమెరికాలోని లాస్ వేగాస్‌లో అక్టోబర్ 22న వారిద్దరినీ ఆ దేశ పోలీసులు అరెస్టు చేశారు. హర్యానా స్పెషల్ టాస్క్‌ఫోర్స్ (ఎస్టీఎఫ్) అందించిన సమాచారంతో నిందితులను అమెరికా అధికారులు అదుపులోకి తీసుకున్నారుహర్యానాలోని రోహ్‌తక్ ప్రాంతానికి చెందిన హిమాంశు భావుపై హర్యానా, ఢిల్లీ పోలీసులు పలు తీవ్రమైన కేసులు నమోదు చేశారు. హర్యానా నుంచి ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ వరకు అతని నేర సామ్రాజ్యం విస్తరించింది. హత్యలు, కిడ్నాప్‌లు, వ్యాపారవేత్తలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం వంటి నేరాల్లో హిమాంశు హస్తం ఉందంటూ పలు కేసులు నమోదయ్యాయి. అతడిపై ఇంటర్‌పోల్ నోటీసు కూడా జారీ అయింది. అనంతరం నకిలీ పత్రాల సాయంతో పాస్‌పోర్టు పొందిన హిమాంశు భావు.. భారత్ నుంచి విదేశాలకు వెళ్లాడని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. విదేశాల్లో ఉంటూనే తన అనుచరుల ద్వారా నేర కార్యకలాపాలను కొనసాగించినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి.జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌కు హిమాంశు భావు ప్రత్యర్థిగా గుర్తింపు పొందాడు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో జరిగిన పలు కాల్పుల ఘటనలు, హత్య కేసుల్లో అతడి గ్యాంగ్ ప్రమేయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు, హిమాంశు భావు, నీరజ్ ఫరీద్‌పురియాలను భారత్‌కు తీసుకొచ్చేందుకు హర్యానా ఎస్టీఎఫ్ ప్రయత్నాలు చేస్తోంది. ఈ మేరకు అమెరికా అధికారులు, కేంద్ర దర్యాప్తు సంస్థలతో సంప్రదింపులు జరుపుతోంది. వీరిని భారత్‌కు అప్పగించే ప్రక్రియలో తదుపరి చర్యలు కీలకంగా మారాయి. వీరి రాకతో పెండింగ్ కేసుల దర్యాప్తులో కీలక పురోగతి సాధించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

# సల్మాన్ ఒక్కడే అసలైన టైగర్.. టైగర్ ష్రాఫ్‌పై దాడికి ఈ ప్రశంసే కారణమా..

**ఇంటర్నెట్ డెస్క్:**

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌పై జరిగిన కాల్పుల ఘటనలో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. నటుడు సల్మాన్ ఖాన్‌ను ప్రశంసిస్తూ గతంలో టైగర్ ష్రాఫ్ చేసిన వ్యాఖ్యలు కూడా దాడికి ఒక కారణమని నిందితుల్లో ఒకరు విచారణలో వెల్లడించినట్లు తెలుస్తోంది. 2022లో ఓ సినిమా ప్రచార కార్యక్రమంలో సల్మాన్ ఖాన్‌ను చిత్ర పరిశ్రమలో అసలైన టైగర్‌గా అభివర్ణిస్తూ టైగర్ ష్రాఫ్ మాట్లాడాడని, అందుకే అతడిని టార్గెట్ చేసుకున్నామని నిందితుడు చెప్పినట్లు సమాచారం. సల్మాన్ ఖాన్‌తో సన్నిహితంగా ఉండటం వల్లే టైగర్ ష్రాఫ్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు గతంలోనే లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు చెందిన వ్యక్తి ఓ ఆడియో సందేశంలో పేర్కొన్నాడు. అక్టోబర్ 18న ముంబైలోని జుహూ ప్రాంతంలో ఫుట్‌బాల్ ఆడిన అనంతరం టైగర్ ష్రాఫ్ తన కారులో బయలుదేరుతున్న సమయంలో బైక్‌పై వచ్చిన దుండగులు కాల్పులు జరిపారు. అనంతరం ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఓ ప్రకటన విడుదల చేసింది. కాల్పుల అనంతరం నిందితులు పోలీసులకు చిక్కకుండా తప్పించుకునేందుకు పలు మార్గాలను ఉపయోగించారు. ముంబై నుంచి రైలు, ట్యాక్సీ మార్గాల్లో ప్రయాణిస్తూ తప్పించుకునేందుకు ప్రయత్నించారు. సూరత్ నుంచి జైపూర్ వైపు వెళ్లే రైలులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రధాన నిందితులను రాజస్థాన్‌లోని కోటా రైల్వే స్టేషన్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి ప్రయాణ మార్గాన్ని గుర్తించడంలో ఒక ట్యాక్సీ డ్రైవర్‌కు చేసిన సాధారణ ఫోన్ కాల్ కీలక ఆధారంగా మారింది. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు సమగ్రంగా విచారణ సాగిస్తున్నారు.

# ఎల్ నినో, కరవుపై బీఆర్ఎస్ విమర్శలకు కాంగ్రెస్ నేతల కౌంటర్..

హైదరాబాద్: ఎల్ నినో ప్రభావం, కరవు పరిస్థితులపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ నేతలు ఘాటుగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని పరిస్థితులను వివరిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం విమర్శలు గుప్పించారు. కరోనా సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని మంత్రి అడ్లూరి ఆరోపించగా.. ఫామ్‌హౌస్‌లో కూర్చొని ప్రభుత్వంపై విమర్శలు చేయడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందని వేముల వీరేశం మండిపడ్డారు. హైదరాబాద్‌లోని సీఎల్పీ మీడియా హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలు ఎల్ నినోపై బీఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టారు.

కేసీఆర్ ప్రభుత్వం విఫలమైంది: మంత్రి అడ్లూరి

కరోనా మహమ్మారి సమయంలో తన సొంత చెల్లిని కోల్పోయానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి ఉంటే తన చెల్లి ప్రాణాలతో ఉండేదని వ్యాఖ్యానించారు. అప్పటి కేసీఆర్ ప్రభుత్వ అసమర్థత కారణంగానే కరోనా మందులు బ్లాక్ మార్కెట్‌లోకి వెళ్లాయని ఆరోపించారు. ఆ సమయంలో కనీసం మాస్కులు కూడా అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. మహమ్మారి సమయంలో కేసీఆర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని ఆరోపించారు. కరోనా మరణాలకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహిస్తారా? అని అడ్లూరి ప్రశ్నించారు.కరోనా సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ హుందాగా వ్యవహరించిందని ఆయన పేర్కొన్నారు.

# నిరసనలను వాయిదా వేయండి..

## రాహుల్ గాంధీకి ఢిల్లీ వ్యాపారుల విజ్ఞప్తి

### ఆందోళనల వల్ల తమకు అక్షరాలా పది వేల కోట్ల రూపాయల నష్టం

### అక్టోబర్‌లో జరిగిన నిరసనల వల్ల వ్యాపారులకు రూ.3000 కోట్ల మేర నష్టాలు

### ఈ కార్యక్రమాలను నవంబర్ 10 తరువాత చేపట్టాలి



**ఇంటర్నెట్ డెస్క్:**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో ఇండి కూటమి తలపెట్టనున్న నిరసన కార్యక్రమాలను వాయిదా వేయాలని కోరుతూ ఢిల్లీ వ్యాపారులు.. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. పండగ సీజన్‌లో ఈ ఆందోళనలు నిర్వహించడం వల్ల తమకు అక్షరాలా పది వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు వ్యాపారుల తరఫున ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ).. నిరసనలు వాయిదా వేయాలని విజ్ఞప్తి చేసింది. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్షాలు నిరసనకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అయితే దీపావళి పండగ సమీపిస్తున్న వేళ.. ఈ నిరసనలు వ్యాపారాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని సీటీఐ ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీపావళి షాపింగ్ కోసం ప్రజలు దేశం నలుమూలల నుంచి ఢిల్లీకి వస్తారని, ఇక్కడ రూ.25 వేల కోట్ల వరకు వ్యాపారం జరుగుతుందని చెబుతోంది. అయితే పండగ సీజన్‌లో ఇలాంటి కార్యక్రమాల కారణంగా తమకు రూ.10,000 కోట్ల వరకు నష్టం వస్తుందని ఆవేదన చెందుతోంది. ఇప్పటికే అక్టోబర్‌లో జరిగిన నిరసనల వల్ల వ్యాపారులకు రూ.3000 కోట్ల మేర నష్టాలు వచ్చాయని వాపోయింది. అందుకే సీఈసీ వ్యతిరేక ర్యాలీని వాయిదా వేయాలని వర్తక సంఘం కోరింది.నవంబర్ 1న నిరసనలు నిర్వహిస్తే రామ్‌లీలా మైదానం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు, బారికేడ్లు, మెట్రో స్టేషన్ల మూసివేత వంటి చర్యలు ఉంటాయని, ఇవి వ్యాపారాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ ఛైర్మన్ బ్రిజేష్ గోయల్ తెలిపారు. అందుకే ఈ కార్యక్రమాలను నవంబర్ 10 తరువాత చేపట్టాలని రాహుల్ గాంధీని కోరారు.

# కమీషన్ల కోసం కక్కుర్తిపడి కాళేశ్వరం కట్టారు: మంత్రి ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్,**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ పార్టీ పదేపదే అబద్ధాలు చెబుతోందని నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో నీటిపారుదల వ్యవస్థను గత ప్రభుత్వం నాశనం చేసిందని మంత్రి దుయ్యబట్టారు.'బీఆర్ఎస్ కమీషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి పూనుకుంది. ఉద్దేశపూర్వకంగానే ప్రాణహిత చేవెళ్ల నుంచి మేడిగడ్డకు మార్చారు. ప్రాజెక్ట్ వ్యయాన్ని 37వేల కోట్ల నుంచి లక్షన్నర కోట్లకు పెంచారు. వాళ్ళు కట్టిన ప్రాజెక్ట్ వాళ్ల హయాంలోనే కూలిపోయినా.. ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. సీతారామ ప్రాజెక్ట్ రీ డిజైన్ పేరిట 2వేల కోట్ల ప్రాజెక్ట్ వ్యయాన్ని 20 వేల కోట్లకు పెంచారు. అధిక వ్యయంతో నిర్మించినా సరే.. కనీసం ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా? జూరాల, దేవాదుల, పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్బీసీ పూర్తి చేసి ఉంటే ఈ రోజు ఎల్‌నినో ప్రభావం తెలంగాణపై ఉండేది కాదు. రాష్ట్రంలో నీటి పారుదల వ్యవస్థను కేసీఆర్ అండ్ కంపెనీ సర్వ నాశనం చేసింది. అబద్ధాలు చెబుతూ.. ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పేర్ల ముందు జోసెఫ్ గోబెల్స్ అని పెట్టుకుంటే బాగుంటుంది' అంటూ మంత్రి ఉత్తమ్ తీవ్రంగా విమర్శించారు.

**ముఖ్యమంత్రి అసమర్థత వల్లే రాష్ట్రంలో కరవు: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**

ముఖ్యమంత్రి అసమర్థత వల్లే రాష్ట్ర ప్రజలు తాగు, సాగునీరు కోసం ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద మండిపడ్డారు. 'హైదరాబాద్ నగరంలో తీవ్ర నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. నీరు లేక సతమతమవుతూ ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు హైదరాబాద్‌లో ఇలాంటి పరిస్థితి ఉండేది. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాక కేసీఆర్ హయాంలో ట్యాంకర్ల అవసరం లేకుండా నీరు అందించారు. ప్రాజెక్టులు నిర్మించి సాగు, తాగు నీరు అందించిన ఘనత బీఆర్ ఎస్ ప్రభుత్వానికి దక్కుతుంది. కేసీఆర్ హయాంలో లేని నీటి కొరత, కాంగ్రెస్ హయాంలో ఎలా ఏర్పడుతోంది. ముఖ్యమంత్రి అసమర్థత, నీటి పారుదల వ్యవస్థలపై అవగాహణా రాహిత్యం వల్లనే నేడు రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు' అని ఎమ్మెల్యేలు విమర్శించారు.

# ఆ పరీక్షను వాయిదా వేయాలి.. సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు లేఖ

హైదరాబాద్,

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఈరోజు (శనివారం) బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఇంజినీరింగ్ విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయొద్దని సూచించారు. నవంబర్ 6వ తేదీన జరగనున్న టీజీపీఎస్సీ ఏఈఈ (గ్రూప్ గాజు జీజు) పరీక్షను వెంటనే వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. గాజు జీజు, టీజీపీఎస్సీ ఏఈఈ పరీక్షలు ఒకే తేదీలో ఉండటంతో వేలాది మంది తెలంగాణ ఇంజినీరింగ్ అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో గాజు జీజు పరీక్ష రాసే అభ్యర్థులు వెంటనే తెలంగాణకు తిరిగివచ్చి ఏఈఈ పరీక్ష రాయడం ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు.

ఆ రెండు పరీక్షలు రాసే అవకాశం కల్పించాలి

ఏళ్ల తరబడి కష్టపడి సిద్ధమైన రెండు పోటీ పరీక్షల్లో నిరుద్యోగ యువత ఒకదాన్ని వదులుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. పరీక్షల తేదీలు మార్చాలని పలుమార్లు విజ్ఞప్తులు చేసినా టీజీపీఎస్సీ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పరీక్షల తేదీలను పున: పరిశీలించాలని అక్టోబర్ 14వ తేదీనే టీజీపీఎస్సీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ రాశారని ప్రస్తావించారు. నిరుద్యోగ యువత రెండు పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని కోరారు.

నిరుద్యోగ యువత భవిష్యత్తును బలి చేయొద్దు..

ఒడిశా, బిహార్ వంటి రాష్ట్రాల్లో పరీక్షల తేదీలు మార్చినప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదు? అని హరీశ్‌రావు నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్.. భేషజాలకు పోయి నిరుద్యోగ యువత భవిష్యత్తును బలి చేయొద్దని హితవు పలికారు. తక్షణమే జోక్యం చేసుకొని నవంబర్ 6వ తేదీన జరగనున్న టీజీపీఎస్సీ ఏఈఈ (సివిల్) పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఎలాంటి గందరగోళం జరగకుండా ప్రభుత్వం, టీజీపీఎస్సీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హరీశ్‌రావు సూచించారు.

# నా చిన్నతనంలో అన్యాయాలను చూడలేకే నక్సలైట్ అయ్యా: మంత్రి సీతక్క

**హైదరాబాద్,**

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. స్త్రీల రాజకీయ ఎదుగుదలలో ఎన్నో సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. ఆయా సమస్యలకు భయపడకుండా వాటిని అధిగమించి వనితలు ఉన్నత స్థానాల్లోకి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్ మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు.. మహిళా రాజకీయ నాయకత్వం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ గురుదీప్ సింగ్ సత్పాల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కోటా నీలిమ, పెద్దఎత్తున మహిళ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు.

**నేను ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నా..**

'నా చిన్నతనంలో నేను ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాను. ఆకలి బాధలు చూశాను.. అయినప్పటికీ అన్ని కష్టాలను ఎదుర్కొని.. నేడు ఈ స్థాయికి చేరుకున్నాను. ములుగు ప్రజల ఆశీర్వాదం, కాంగ్రెస్ పెద్దల అండదండలతో పంచాయతీరాజ్ శాఖకు మంత్రి కాగలిగాను. నాకు ఎలాంటి రాజకీయ బ్యాక్ గ్రౌండ్ లేదు. అపర వనరులు ఉన్న ప్రాంతం ములుగు. అలాంటి ప్రాంతంలో ఒక పేద కుటుంబంలో నేను జన్మించాను. చిన్నతనంలో అన్యాయాలను చూడలేకే నక్సలైట్ అయ్యాను. నేనెప్పుడూ నక్సలైట్ అవుతానని అనుకోలేదు.. కానీ నక్సలైట్ అయ్యాను. ఆ తర్వాత లాయర్, ఎమ్మెల్యే, మంత్రి అవుతానని ఎన్నడూ ఊహించలేదని.. కానీ కష్టాన్ని నమ్ముకొని పనిచేశాను. నేడు మంత్రిగా మీ ముందు ఉన్నాను' అని మంత్రి సీతక్క తెలిపారు.

**ప్రజలతోనే ఉండాలనేది నా సిద్ధాంతం...**

'నేను మంత్రిగా ఉన్నప్పటికీ ఎప్పుడు నా మూలాలు మరిచిపోలేదు. ప్రజాజీవితమంటే జనంతోనే ఉండాలి. ఇప్పటికీ ప్రతివారం రెండు రోజులు.. నేను ములుగు ప్రజల మధ్యనే ఉంటాను. జనం ఎన్నుకున్నారని.. వారితోనే ఉండాలనేది నా సిద్ధాంతం. ఎమ్మెల్యే, మంత్రి కాగానే ప్రజలతో దూరంగా ఉండాలని.. అప్పుడే గౌరవం ఉంటుందని కొందరు భావిస్తారని.. కానీ నేను ఆ భావనకు పూర్తి విరుద్ధం. మేము ప్రజలకు జవాబుదారులమని.. బాసులం కాదని.. మనం సేవకులం. నాయకులకు ప్రజలే బలం. అయితే మహిళలు ఉన్నతస్థాయికి ఎదిగినా వివక్షతను ఎదుర్కొంటున్నారు. పురుష మంత్రులకు ఇచ్చినంత గౌరవం.. మహిళా మంత్రులకు ఇవ్వరు. అయినప్పటికీ మనం వెనకడుగు వేయాల్సిన అవసరం లేదు. డెడికేషన్, డిటర్మీనేషన్‌తో పనిచేస్తూ పోవాలి. నా జీవితం కష్టాల కలపోత, పోరాటాలమయం. నా కష్టాలను. పోరాటాలను ఎప్పటికీ మర్చిపోను' అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# 5 వార్డుల టీడీపీ ఏకగ్రీవం

**అనంతపురం,**

అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేతులెత్తేశారు. తాడిపత్రి మున్సిపాలిటీలో టీడీపీ అధికారికంగా తన బోణీ కొట్టింది. నామినేషన్ల ప్రక్రియ ముగిసే సమయానికి తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 5 వార్డులను టీడీపీ ఏకగ్రీవంగా కైవసం చేసుకుని తన ఆధిపత్యాన్ని చాటుకుంది.తాడిపత్రి మున్సిపాలిటీలోని 32, 33, 11, 14 , 45వ వార్డుల్లో ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఎవరూ నామినేషన్లు వేయలేదు.ఈ వార్డుల్లో టీడీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, పోటీగా నిలబడేందుకు వైఎస్సార్‌సీపీ తరఫున కనీసం ఒక్క అభ్యర్థి కూడా ముందుకు రాలేదు. గతంలో తాడిపత్రిలో ఏకచత్రాధిపత్యం చలాయించామని చెప్పుకునే వైసీపీకి, ఇప్పుడు కనీసం బి-ఫామ్ ఇచ్చి పోటీకి నిలబెట్టేందుకు అభ్యర్థులు కరువ్వడం చర్చనీయాంశమైంది. అభ్యర్థులు లభించకపోవడంతో నామినేషన్లు పడక ఈ ఐదు వార్డులు టీడీపీ పరమయ్యాయి. 37వ వార్డులో స్వయంగా జేసీ ప్రభాకర్ రెడ్డి కౌన్సిలర్‌గా నామినేషన్ వేశారు. ఆయనపై వైసీపీ అభ్యర్థి నిలబడ్డారు.గుంత కల్ మున్సిపాలిటీలో మొత్తం 32 వార్డులకు గాను వైసీపీ కేవలం 8 వార్డుల్లో మాత్రమే అభ్యర్థులను నిలబెట్టుకోగలిగింది. మిగిలిన 24 వార్డుల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులే దొరక్కపోవడంతో వైసీపీ పూర్తిగా చేతులెత్తేసింది.




దళితులకు మూడు ఎకరాల భూమి హామీ ఏమయ్యింది పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఏమయ్యాయి ఇంటికో ఉద్యోగం ఏమయ్యిందో బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు, వ్యక్తిగత విమర్శలు, నిరాధార ఆరోపణలతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడం మానుకోవాలని, ప్రధాన ప్రతిపక్షంగా నిర్మాణాత్మక సూచనలు చేస్తూ ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.

## నేడు ప్రపంచ పోలియో దినోత్సవం ??




నిండుజీవితానికి రెండు చుక్కలు
ప్రతి చిన్నారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తు
బిపోలియో రహిత సమాజమే మన లక్ష్యం
ప్రతి చిన్నారి ఆరోగ్యమే మన బాధ్యత

తల్లిదండ్రులార మీ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలువేయండి పోలియోను పూర్తిగా నిర్మూలించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం
రెండు చుక్కలతో జీవితానికి భరోసా
ప్రతి చిన్నారికి ఆరోగ్యమే మన ఆకాంక్ష
మీ
కేతిరెడ్డి శకుంతల రెడ్డి
వర్కింగ్ ప్రెసిడెంట్
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా సేవాదళ్

## ప్రథమ ర్యాంకులు సాధిస్తే విద్యార్థులకు ఢిల్లీ పర్యటన!




బొట్టుగూడ కోమటిరెడ్డి ప్రతీక్ పాఠశాల విద్యార్థులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బంపర్ ఆఫర్!
పదో తరగతిలో ప్రథమ ర్యాంకులు సాధిస్తే విద్యార్థులను మంత్రి సొంత ఖర్చులతో ఢిల్లీకి తీసుకెళుతున్నట్లు జిల్లా కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు..
విమాన ప్రయాణం, ఇతర ఖర్చులతోపాటు షాపింగ్ ఖర్చులూ కూడా మంత్రిగారి బరిస్తానని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు..
విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని తెలిపారు..
విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్..
వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అధికారులకు ఆదేశం...
నీటి వృథాను అరికట్టి, సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచన...



కొండ భీమనపల్లి గ్రామంలో చిన్నారి తొలి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఢిల్లీ రమేష్
దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో శంకబుద్ధి వెంకటేష్ గారి కుమార్తె తొలి పుట్టినరోజు వేడుకల్లో ఢిల్లీ రమేష్ పాల్గొని చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో శివాచారి, సైదులు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో దళిత బీసీ ఐక్యతే రాజ్యాధికారానికి పునాది

### జనాభా బలం ఉన్నా అధికారం ఎందుకు దూరం దళిత లేదా బీసీ వర్గం నుంచి ముఖ్యమంత్రి రావాలి

### బరిగెల శివ రాజకీయ విశ్లేషణ

జై భీమ్ ప్రత్యేక కథనం

తెలంగాణ రాష్ట్రంలో దళిత, బీసీ సామాజిక వర్గాలు ఐక్యంగా ముందుకు సాగితే భవిష్యత్తులో రాజ్యాధికారాన్ని సాధించే అవకాశాలు బలపడతాయని జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ రాజకీయ విశ్లేషణలో అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో గణనీయమైన జనాభా కలిగిన ఈ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జనాభా బలం ఉన్నప్పటికీ అధికార వ్యవస్థలో ఆశించిన స్థాయిలో ప్రాతినిధ్యం లభించకపోవడం సామాజిక న్యాయ సాధనలో ప్రధాన ప్రశ్నగా నిలుస్తోందన్నారు.దాదాపు మూడు దశాబ్దాలుగా దళిత సమాజ హక్కుల కోసం పోరాటం చేస్తున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, బీసీ సామాజిక వర్గాల హక్కుల కోసం ఉద్యమించిన ఎంపీ ఆర్. కృష్ణయ్య వంటి నాయకుల పోరాటాలు అణగారిన వర్గాల్లో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించాయని విశ్లేషించారు. అదేవిధంగా ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వంటి ప్రజాప్రతినిధులు దళితుల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సామాజిక ఉద్యమాల స్ఫూర్తితో దళిత––బీసీ సమాజాలు తమ హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

రాజకీయ అధికారం కొద్దిమంది వర్గాలకే పరిమితం కావాలా?
తెలంగాణ రాజకీయాలను పరిశీలిస్తే జనాభా బలం, రాజకీయ ప్రాతినిధ్యం, అధికార పంపిణీ మధ్య ఉన్న సంబంధంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని బరిగెల శివ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులు కీలక రాజకీయ పదవుల్లో కొనసాగుతున్న నేపథ్యంలో, దళిత––బీసీ వర్గాలకు కూడా ముఖ్యమంత్రి స్థాయి నాయకత్వాన్ని చేపట్టే అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ఏ సామాజిక వర్గానికీ అధికారం శాశ్వతంగా పరిమితం కాకూడదని, జనాభా బలం కలిగిన వర్గాలకు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించాలనే డిమాండ్ ప్రాధాన్యత సంతరించుకుంటోందని విశ్లేషించారు. దళిత, బీసీ వర్గాలు ఐక్యంగా నిలబడి రాజకీయ చైతన్యంతో ముందుకు సాగితే భవిష్యత్తులో తెలంగాణ ముఖ్యమంత్రి పదవిని దళిత లేదా బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు చేపట్టే అవకాశం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
అయితే జనాభా బలం ఒక్కటే రాజ్యాధికారాన్ని సాధించడానికి సరిపోదని, ఐక్యత, సమర్థవంతమైన నాయకత్వం, ప్రజల మద్దతు, ప్రజాస్వామ్య రాజకీయాల్లో చురుకైన భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.





మీడియా రంగంలో దళితుల ప్రాతినిధ్యం ఎక్కడ
రాజకీయ రంగంతో పాటు మీడియా రంగంలోనూ దళిత––బహుజన వర్గాల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందని బరిగెల శివ పేర్కొన్నారు. మీడియా సంస్థల యాజమాన్యం, సంపాదకీయ నిర్ణయాలు, వార్తల ప్రసారంలో అన్ని సామాజిక వర్గాలకు సముచిత అవకాశాలు లభించినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.దళిత సమాజం నుంచి మీడియా రంగంలో స్వతంత్రంగా నిలబడి ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం సవాళ్లతో కూడుకున్న పని అని పేర్కొంటూ, జై భీమ్ టీవీ, జై భీమ్ దినపత్రిక ద్వారా తాను చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు దళితులు, బీసీలు, పేదలు, బలహీన వర్గాల సమస్యలను వార్తల రూపంలో ప్రజల ముందుకు తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.దేశ ప్రధానమంత్రి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు పాలకుల విధానాలను ప్రశ్నిస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే స్వతంత్ర మీడియా బాధ్యత అని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం పనిచేసే మీడియా సంస్థలకు ప్రోత్సాహం, సమాన అవకాశాలు, స్వేచ్ఛాయుతమైన వాతావరణం అవసరమని అభిప్రాయపడ్డారు.

మందకృష్ణ మాదిగ ఆర్ కృష్ణయ్య వంటి నాయకుల ఆలోచనలు భవిష్యత్తుకు స్ఫూర్తి
దళిత ఉద్యమ నాయకుడు మందకృష్ణ మాదిగ, బీసీ హక్కుల ఉద్యమ నాయకుడు ఆర్. కృష్ణయ్య వంటి నాయకుల అనుభవాలు, ఉద్యమాల నుంచి వచ్చిన రాజకీయ చైతన్యం భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలవాలని బరిగెల శివ ఆకాంక్షించారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం అన్ని వర్గాలు కలిసికట్టుగా పనిచేయాలని పేర్కొన్నారు.దళిత బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, మేధావులు, మీడియా ప్రతినిధులు ఒకే వేదికపైకి వచ్చి ఉమ్మడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే తెలంగాణలో కొత్త రాజకీయ చైతన్యం ఏర్పడుతుందని విశ్లేషించారు. ఈ ఐక్యత కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాల్లో కార్యాచరణగా మారాలని సూచించారు

ఈ కలయిక రేపటి భవిష్యత్తుకు పునాది!
దళిత బీసీ సమాజాలు ఐక్యంగా నిలిస్తే తెలంగాణ రాజకీయాల్లో కొత్త నాయకత్వం ఎదగడానికి అవకాశాలు బలపడతాయని బరిగెల శివ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో దళిత లేదా బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్ష సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం దిశగా సాగుతున్న చర్చలో కీలకమైనదని పేర్కొన్నారు.ఈ కలయికను భవిష్యత్తు సామాజిక మార్పునకు పునాదిగా చూడాలని అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు రాజకీయ సామాజిక మీడియా రంగాల్లో సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారుజనాభా బలం ఐక్యతగా మారాలి.. ఐక్యత రాజకీయ చైతన్యంగా ఎదగాలి.. రాజకీయ చైతన్యం సామాజిక న్యాయాన్ని సాధించాలి



ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలమ్మ గారు మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారిని మర్యాదపూర్వకంగా కలిసితమ కుమార్తె వివాహ మహోత్సవానికి మాజీ మంత్రివర్యులు వరంగల్ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి కొండా సురేఖమ్మ గారిని ఆహ్వానించారు.



పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం నేను రూపకల్పన చేసిన 'కరెంట్ అఫైర్స్' పుస్తకాన్ని గౌరవనీయులైన రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు మరియు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి చేతుల మీద ఆవిష్కరించడం జరిగింది.
ఈ ప్రత్యేక అవకాశాన్ని కలిపించిన గౌరవ విప్ శ్రీ వేముల వీరేశం గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

-- వేముల సైదులు
ఆర్ సి రేడ్డి ఫాకల్టీ



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యులు గౌరవనీయులు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారిని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే
వేముల వీరేశం గారు మర్యాదపూర్వకంగా కలిశారు.
హైదరాబాద్‌లోని వేం నరేందర్ రెడ్డి గారి నివాసంలో జరిగిన ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులతో పాటు నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించారు.
ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులకు సంబంధించిన అంశాలను ఎమ్మెల్యే వేముల వీరేశం గారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.
నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తానని ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి గారు హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం..సంజయ్ జాజు

రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్య చికిత్స అందించేందుకు ఉద్దేశించిన పీఎం రాహత్ పథకంలో రాష్ట్రంలోని అన్ని నెట్‌వర్క్ ఆసుపత్రులను నమోదు చేయించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.ఈ పథకం అమలుపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించి, గోల్డెన్ అవర్‌లో చికిత్స అందిస్తే పీఎం రాహత్ పథకం కింద ఒక్కో బాధితుడికి రూ.1.5 లక్షల వరకు వైద్య సేవలు అందించే అవకాశం ఉందని సీఎస్ తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో వెయ్యికి పైగా ఆసుపత్రులు నమోదు కాగా, పీఎం రాహత్‌లో ఇప్పటివరకు 469 ఆసుపత్రులు మాత్రమే నమోదు చేసుకున్నాయని పేర్కొన్నారు. మిగిలిన ఆసుపత్రులను కూడా ఈ పథకంలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ పథకం ద్వారా ఏటా కనీసం రూ.100 కోట్ల మేర వైద్య చికిత్సలకు సహాయం అందే అవకాశం ఉందని, తద్వారా ఆరోగ్యశ్రీపై ఆర్థిక భారం తగ్గుతుందని సంజయ్ జాజు వివరించారు. పథకం కింద చికిత్స అందించే సమయంలో పోలీసుల దర్యాప్తు సహా నిర్దేశిత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. సమీక్షలో రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు, ఆరోగ్యశ్రీ సీఈఓ జెండగి హనుమంతులు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో కుఖ్యాతి చెందిన నేరస్థుడిపై పీడీ చట్టం ప్రయోగం

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ నేరాలకు పాల్పడుతున్న కుఖ్యాతి చెందిన ప్రమాదకర నేరస్థుడిపై పోలీసులు పీడీ చట్టాన్ని ప్రయోగించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలానికి చెందిన నాగరాజు రఘు వర్మ అలియాస్ నాగారాజు కార్తికేయ రఘు వర్మ అలియాస్ వంశీ అలియాస్ అల్లూరి విజయ రామ్ అలియాస్ కల్నల్ కార్తికేయ సింగ్ అనే నిందితుడిపై ఈ చర్య తీసుకున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ తెలిపారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# 'సర్' తనిఖీలో ముస్లిం ఓటర్లే టార్గెట్?



ఢిల్లీ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఉపయోగించిన 'తార్కిక అసంగతి' (లాజికల్ డిస్క్రెపన్సీ) అనే వర్గీకరణపై ఇప్పుడు తీవ్రమైన చర్చ జరుగుతోంది. దీనిపై ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రచురించిన డేటా విశ్లేషణ ప్రకారం తనిఖీకి అధికంగా ముస్లిం ఓటర్లే ఎంపికయ్యారనే పరిస్థితి కనిపించింది. కేవలం కొంతమందిని జాబితానుంచి మినహాయించడం కాకుండా ఉద్దేశపూర్వకంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకుని రూపకల్పన చేశారన్న తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఢిల్లీ ఓటర్ల జాబితాలో మొత్తం ఓటర్లలో ముస్లింల వాటా 13.6 శాతం ఉండగా, తార్కిక అసంగత జాబితా కింద గుర్తించిన ఓటర్లలో ముస్లింల వాటా 20.3 శాతం ఉండటం గమనార్హం. 'సర్' ప్రక్రియలో ఓటరు వివరాలు, చిరునామా, కుటుంబ సంబంధాలు, పాత ఓటర్ల జాబితాతో సరిపోల్చడం తదితర విధానాలు ఉంటాయి. ఇక లాజికల్ డిస్క్రెపన్సీ ప్రక్రియలో ఓటరు రికార్డు లోని కొన్ని వివరాలు సాఫ్ట్‌వేర్ నిర్ణయించిన ప్రమాణాలకు సరిపోలడం లేదని గుర్తించడం జరుగుతుంది, ప్రతి వెయ్యిమంది ముస్లిం ఓటర్లలో 318 మంది ఫ్లాగ్ కాగా, ముస్లిమేతర ఓటర్లలో ప్రతి వెయ్యిమందిలో 197 మంది ఫ్లాగ్ అయ్యారని నివేదిక అంచనా వేసింది ఫ్లాగ్ అంటే ఆ వ్యక్తి అనర్హుడని, లేదా ఆయన ఓటు తొలగించబడిందని అర్థం కాదు. ఇది అదనపు పరిశీలన అవసరమని సూచించే గుర్తు మాత్రమే, దీని బట్టి ముస్లిమేతర ఓటర్లతో పోలిస్తే 60 శాతం అధిక రేటుతో ముస్లిం ఓటర్లు ఫ్లాగ్ అయ్యారని అంచనా. ఇక సర్ ప్రక్రియలో కుటుంబ సభ్యుల సంఖ్యకు సంబంధించిన అసమానతలు గుర్తించే విధానం ఏకపక్షంగా ఉంటోంది. కుటుంబ పరిమాణం లేదా పిల్లల వయస్సులకు సంబంధించిన ఐదు కారణాలతో ఫ్లాగ్ అయిన సుమారు 6.75 లక్షల ఓటర్లలో దాదాపు 30 శాతం మంది ముస్లింలని నివేదిక పేర్కొంది. ఇది ముసాయిదా జాబితాలో ముస్లింల వాటా 13.6 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ. ఓటరు అర్హతకు ఈ ప్రమాణాలు దేనితో సంబంధం లేదు. ఒక వ్యక్తి ఓటరుగా ఉండాలంటే అతను లేదా ఆమె భారతీయ పౌరుడై, కనీసం 18 సంవత్సరాల వయస్సు ఉండాలి. సంబంధిత నియోజకవర్గంలో నివసిస్తూ ఉండాలి. లాల్‌బాబు హుస్సేన్ కేసు (1998) ప్రకారం గతంలో ప్రచురించిన ఓటర్ల జాబితాలో ఆ వ్యక్తి పేరు ఉంటే అతను భారతీయ పౌరుడే అని నిరూపించుకునే సాక్షంగా ఉపయోగపడుతుంది. అటువంటి వ్యక్తి పేరును ఎలాంటి విచారణ జరపకుండా ఓటర్ల జాబితా నుంచి తొలగించకూడదు. డిజిటల్ విద్యలో టీ-శాట్ విప్లవం ఒక ఓటరుకు ఎంతమంది పిల్లలు ఉన్నారు? తల్లిదండ్రుల వయస్సు, పేర్ల లోని అక్షరాల స్పెల్లింగ్‌లో తేడాలు ఉన్నాయా? తదితర అనుమానాలకు ఓటరు అర్హతతో సంబంధం లేదు. భారత ఎన్నికల సంఘం రూపొందించిన 2023 ఓటర్ల జాబితా మార్గదర్శకాల్లోనూ, 2002 03 సంవత్సరాల్లో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ లోనూ ఇలాంటి అంశాలను పరిశీలించాలనే నిబంధనలు ఏవీ లేకపోవడం ప్రత్యేకంగా గుర్తించవలసి ఉంది. బీహార్‌లో సర్ ప్రక్రియ ప్రారంభించినప్పుడు ఓటర్ల నమోదు, క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ దశల్లో కొన్ని లోపాలు జరిగాయి. అయితే మతం ఆధారంగా ప్రత్యక్షంగా, లేదా పరోక్షంగా వివక్ష చూపించినట్టు ఆధారాలు లేవు. అయితే ఆ పత్రిక అంచనా ప్రకారం బీహార్‌లో సర్‌కు ముందున్న ఓటర్ల జాబితానుంచి తొలగించబడిన వారిలో సుమారు 18.4 శాతం మంది ముస్లింలు ఉన్నారు. ఇది 2011 జనాభా లెక్కల ప్రకారం బీహార్‌లో ముస్లింల జనాభా వాటా 17.7 శాతానికి దగ్గరగా ఉంది. ఈ విధానంలో ముసాయిదా ఓటర్ల జాబితాలో ఇప్పటికే పేర్లు ఉన్న ఓటర్లను కూడా స్పష్టంగా వివరించని ప్రమాణాల ఆధారంగా గుర్తించి తనిఖీ కోసం 'ఫ్లాగ్' చేశారు. అంటే 'అదనపు పరిశీలన అవసరం' అని ముద్రవేశారు. ఈ గుర్తింపు ఎన్నికల సంఘం ఉపయోగించిన 'వషఇఅవ్' (ఇసిఐఎన్ఇటి) సాఫ్ట్‌వేర్ ద్వారా జరిగింది. చట్ట ప్రకారం ఓటర్ల నమోదుకు బాధ్యత వహించే ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (ఇఆర్ఒ) ఈ తనిఖీకి ఎవరిని ఎంపిక చేయాలనే నిర్ణయం తీసుకోకపోవడం వారు ఎంతవరకు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించారో తెలుస్తుంది. బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో ఉన్నవారినే స్పష్టం లేని ప్రమాణాల ఆధారంగా సాఫ్ట్‌వేర్ ద్వారా అనుమానాస్పదంగా గుర్తించిన ఫలితంగా సుమారు 27లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయి. వీరిలో 22లక్షల మంది అప్పీలు చేసుకున్నప్పటికీ, ఓటు వేయడానికి గడువు ముగిసే సమయానికి కేవలం 1607 మంది ఓటర్లు మాత్రమే తిరిగి జాబితాల్లో చేర్చబడ్డారు. సెప్టెంబర్ నాటికి పరిష్కరించిన 1.26 లక్షల అప్పీళ్లలో దాదాపు 93 శాతం కేసుల్లో సంబంధిత ఓటర్లను తిరిగి జాబితాల్లో చేర్చారు. అంటే ఎన్నికలకు ముందుగానే భారీ ఎత్తున ఓటర్లను ఓటు హక్కుకు దూరం చేసినట్టు స్పష్టమవుతుంది. తొలగించబడిన వారిలో ముస్లింల శాతమే ఎక్కువగా కనిపిస్తోంది. ఇదే ప్రక్రియను ఇప్పుడు సర్ మూడో దశకు విస్తరించారు. ఇందులో ఢిల్లీ ఉంది. ఢిల్లీలో కూడా ముస్లిం ఓటర్ల పట్ల పక్షపాతం కనిపిస్తోంది. ఎన్నికల చట్టంలో ఎలాంటి ఆధారం లేని, ఏకపక్ష ప్రమాణాలతో సాగుతున్న ఈ సర్ ప్రక్రియ వల్ల కొన్ని వర్గాల పట్ల వివక్ష కనిపిస్తోందన్న ఆరోపణలు తీవ్రంగా వస్తున్నాయి. ఢిల్లీ సర్ ప్రక్రియపై సుప్రీం కోర్టు కూడా అనేక అనుమానాలు లేవనెత్తింది. అదనపు తనిఖీలు అవసరమా అని ప్రశ్నించింది. తార్కిక అసంగతి ఏమిటో, దాన్ని సరిచేయడానికి ఏ పత్రాలు అవసరమో స్పష్టం చేయాలని సూచించింది.

# ఆరోగ్య బీమా సంస్థలపై పాలసీదారుల ఆగ్రహం

**న్యూఢిల్లీ :**

అనారోగ్యం పాలయినప్పుడు అత్యవసర సమయంలో వైద్య బీమా ఉంటే ఎంతో ధీమాగా ఉంటుందని పాలసీలు కొనుగోలు చేసిన వారికి అంతిమంగా నిరాశనే ఎదురవుతోంది. హాస్పిటల్‌లో చేరిన తర్వాత అడ్డగోలు షరతులు పెట్టి.. బీమా వర్తింపునకు సంబంధిత సంస్థలు మోకాలడ్డు వేస్తోన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. వైద్య బీమా కంపెనీలపై ఫిర్యాదులు దాదాపు రెట్టింపు కావడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో బీమా ఉత్పత్తులపై ఫిర్యాదులు 45 శాతం పెరిగాయని.. ఇందులో ఎక్కువగా ఆరోగ్య బీమా పాలసీలపైనే ఉన్నాయని 'ఇన్సూరెన్స్ సమాధాన్' తన 2025 రిపోర్ట్‌లో వెల్లడించింది. బీమా రంగంలోని తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఆ సంస్థ ఓ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ఫిర్యాదులు దాఖలు చేయడంలో 31 నుండి 40 సంవత్సరాల వయస్సు గల పాలసీదారులు అత్యంత చురుకుగా ఉన్నారు. దేశంలోఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 16 శాతం ఫిర్యాదులు చోటు చేసుకున్నాయి. పాలసీదారులకు తప్పుగా విక్రయించడం, క్లెయిమ్ వివాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసిన మొదటి త్రైమాసికంలో 684 ఫిర్యాదులు నమోదు కాగా, రెండవ త్రైమాసికంలో 974 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇది 45 శాతం పెరుగుదల. వివాదాస్పద క్లెయిమ్‌ల విలువ రూ.83.5 కోట్ల నుండి రూ.119.5 కోట్లకు పెరిగింది. ఇది 43 శాతం కంటే ఎక్కువ పెరగడం ఆందోళనకరం.

## తప్పుగా విక్రయించడం..

తప్పు దారి పట్టించే బీమా ఉత్పత్తుల విక్రయాలపై ఫిర్యాదులు 11.2 శాతం పెరిగాయి. ఇందులో ఆరోగ్య బీమా ఫిర్యాదులు 68 శాతం పెరగ్గా.. జీవన బీమాపై 25.5 శాతం, సాధారణ బీమాపై 6.9 శాతం చొప్పున ఫిర్యాదులు పెరిగాయి. ఎండోమెంట్ పాలసీలు అత్యంత తప్పుగా విక్రయించిన వాటిలో ఎక్కువగా ఉన్నాయి. ఇవి పాలసీదారులను జరిమానాలు, తక్కువ రాబడి, మూలధన క్షీణతకు గురిచేస్తున్నాయని పాలసీదారులు ఫిర్యాదు చేశారు. పాలసీదారులు, ముఖ్యంగా యువ తరాలు, తమ హక్కుల కోసం నిలబడుతున్నారని ఇన్సూరెన్స్ సమాధాన్ సహవ్యవస్థాపకురాలు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శిల్పా అరోరా తెలిపారు. ఏజెంట్లపై అధిక కమిషన్లు, విక్రయ ఒత్తిడి కారణంగా తప్పుదారి పట్టించే విక్రయ ఫిర్యాదులు పెరుగుతున్నాయన్నారు.



# సెల్ఫ్ డ్రైవింగ్ ఆటో

## స్వయంగతి పేరిట ప్రవేశపెట్టిన ఒమెగా సీకి మొబిలిటీ

**న్యూఢిల్లీ :**

సెల్ఫ్ డ్రైవింగ్‌తో ఎలక్ట్రిక్ ఆటో వచ్చేసింది. దీనిని డ్రైవ్ చేయడానికి ఇక డ్రైవర్లు అవసరం లేదు. ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ తయారీ సంస్థ ఒమెగా సీకి మొబిలిటీ దేశంలో తొలి సెల్ఫ్-డ్రైవింగ్ ఆటోను పరిచయం చేసింది. 'స్వయంగతి' పేరిట ఈ ఆటోను లాంఛనంగా ప్రవేశపెట్టింది. ఈ కొత్త మోడల్ ప్యాసింజర్ వెర్షన్ ధర రూ.4 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం కాగా.. కార్గో వెర్షన్ రూ.4.15 లక్షలకు (ఎక్స్ షోరూమ్) లభించనుంది. ముందస్తు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని, డెలివరీలు త్వరలో మొదలవుతాయని కంపెనీ ప్రకటించింది. స్వయంగతి ఆటో.. 10.3 కెడబ్ల్యుహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఫుల్ ఛార్జ్ చేస్తే గరిష్టంగా 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చు. అయితే ఈ వాహనానికి అవసరమైన ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై కంపెనీ ఇంకా వివరాలు వెల్లడించలేదు.

ఇందులో కంపెనీ ఇవి ప్లాట్‌ఫాంతో పాటు ఎఐ ఆధారిత అటానమీ సిస్టమ్ ఉంది. లైడార్ టెక్నాలజీ, జిపిఎస్, 6 కిలోమీటర్ల దూరం వరకు అడ్డంకులను గుర్తించే సెన్సర్లు, మల్టీ సెన్సర్ నావిగేషన్, రిమోట్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. డ్రైవర్ లేకుండానే ముందుగానే మ్యాప్ చేసిన మార్గంలో ప్రయాణించగలదు. మొదటి దశ పరీక్షలు విజయవంతం కాగా.. రెండో దశ పరీక్షలు త్వరలో నిర్వహిస్తామని సంస్థ చెప్పింది. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల్లో నియంత్రిత కమర్షియల్ ఆపరేషన్లు ప్రారంభం కానున్నాయి. విమానాశ్రయాలు, టెక్ పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలు, పారిశ్రామిక ప్రాంతాలు, స్మార్ట్ సిటీల్లో స్వయంగతి ఆటోలను ప్రవేశపెట్టే యోచనలో కంపెనీ ఉంది. రాబోయే రెండేళ్లలో 1,500 సెల్ఫ్ డ్రైవింగ్ త్రీ-వీలర్లను ఉత్పత్తి చేయాలని ఒమెగా సీకి ప్రణాళికలు వేసింది. భారత రవాణా రంగంలో స్వయంగతి ఆవిష్కరణ కీలకమైందని కంపెనీ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఉదరు నారాంగ్ తెలిపారు. 'ఎఐ, లైడార్, ఆటానమస్ నావిగేషన్ వంటి అత్యాధునిక టెక్నాలజీని భారత్‌లోనే అభివృద్ధి చేసి, అందరికీ అందుబాటులో ఉండే ధరలో తీసుకొచ్చాం' అని తెలిపారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# భారత్ వృద్ధిరేటు అంచనాలు తగ్గింపు

**న్యూఢిల్లీ :**

భారత్ వృద్ధిరేటు అంచనాలను ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఎడిఒ) తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఆసియాన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్ నివేదిక వెల్లడించింది. ఈ యేడాది ప్రథమార్థంలో 7.8 శాతం వృద్ధిరేటు నమోదు చేసినా.. ద్వితీయార్థంలో అదికాస్త తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.మెరుగైన వినియోగం, ప్రభుత్వ వ్యయం కారణంగా 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు 7.8 శాతంగా నమోదైంది. అయితే అమెరికా ప్రభుత్వం విధించిన సుంకాల ప్రభావం ఎగుమతులపైనా పడుతుందని, అందువల్లే ఈ ఆర్థిక సంవత్సరం రెండోభాగంతో పాటు వచ్చే ఏడాదిలోనూ వృద్ధి రేటు తగ్గనుంది. అయితే స్థిరమైన దేశీయ డిమాండ్, సేవారంగ ఎగుమతులు సుంకాల ప్రభావాన్ని కాస్త తగ్గించొచ్చని నివేదికలో పేర్కొంది. ఇతర దేశాలకు ఎగుమతులు పెరగడం, జిడిపిలో వాటి వాటా తక్కువగా ఉండటం కలిసొస్తుందని తెలిపింది. ఇక, బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు 4.4 శాతం. అయితే అప్పుడు జిఎస్‌టి కోతలను అందులో ఎక్కడా ప్రస్తావించలేదు. ఈ కోతలతో పన్ను ఆదాయం కొంతమేర తగ్గి, ద్రవ్యలోటు పెరిగేందుకు కారణమవుతుందని ఈ నివేదిక అంచనా వేసింది.



# రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి: ఏఈఓ నరేష్

-- యాసంగి 2026-27లో నీటి యాజమాన్యంపై అప్రమత్తంగా ఉండాలి



?(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 24, 2026)

?రైతులు యాసంగి 2026-27 సీజన్‌లో ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) నరేష్ సూచించారు. శనివారం మండలంలో నిర్వహించిన "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ?ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రైతులు పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు పాటించాలని, భూమిలోని నీటి లభ్యతను బట్టి సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. నీటి వినియోగం అధికంగా ఉండే వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. సశాస్త్రీయ నీటి యాజమాన్య పద్ధతులను పాటిస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులు, నేల స్వభావానికి అనుగుణంగా పంటలు సాగు చేయడం ద్వారా దిగుబడి పెరగడంతో పాటు సాగు ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించారు. ?ఈ కార్యక్రమంలో కామారం గ్రామ సర్పంచ్ లక్ష్మీ కుమారస్వామి, విద్యుత్ శాఖ ఏఈ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రికి 10 కుర్చీలు బహూకరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



?(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 24, 2026)

?ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి తన వంతు సహకారం అందించారు. పరకాల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు మరియు ప్రజల సౌకర్యార్థం ఆయన 10 కుర్చీలను బహూకరించారు. ?ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు కూర్చోవడానికి ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా ఎమ్మెల్యే ఈ కుర్చీలను అందజేశారు. ఆసుపత్రికి వచ్చే సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు సహాయం అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చందుపట్ల రాఘవరెడ్డి, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటేరు శ్రావణ్‌కుమార్, 20వ వార్డు కౌన్సిలర్ పాలకుర్తి శ్రీనివాస్, ఆర్ఎంఓ డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: బీఆర్ఎస్ నాయకులు

(దామెర - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 24, 2026)

నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. శనివారం దామెర మండలంలోని ల్యాదేళ్ల, ముస్త్యాలపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రతి గ్రాడ్యుయేట్ వద్దకు నేరుగా వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియపై సమగ్రంగా వివరించారు.
అర్హత కలిగిన పట్టభద్రులందరూ తప్పకుండా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని సూచించారు. గ్రాడ్యుయేట్లు తమ వివరాలను నమోదు చేసుకునేలా



అవగాహన కల్పిస్తూ నమోదు పత్రాలను పూర్తి చేయించారు.
ఈ కార్యక్రమంలో మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నేరెళ్ల కమలాకర్, పున్నం సంపత్, సర్పంచ్ తోట రజిత శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు చిలువేరు రాజు, ప్రధాన కార్యదర్శి తోట అఖిల్, ఆకునూరి శరత్, గ్రాడ్యుయేట్ ఇన్‌చార్జి పురాణం వివేక్, బెజ్జాల పెద్దన్న, తోట రామ్ లక్ష్మణ్, రాజేందర్, మదాసి సతీష్, సురేందర్, ఓజ్జల కుమార్, ల్యాదేళ్ల యూత్ అధ్యక్షుడు ప్రశాంత్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంచలనాత్మక కేసుల దర్యాప్తులో కీలక పాత్ర.. ప్రశంసలు అందుకుంటున్న సీఐ విశ్వేశ్వర్

-- ఏడాదిలో గీసుగొండ స్టేషన్ పరిధిలో 25 శాతం తగ్గిన నేరాల రేటు
-- ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో వివాదాలకు పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణ

(గీసుగొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 24, 2026)





సంచలనాత్మక కేసుల దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణలో గీసుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) విశ్వేశ్వర్ తనదైన శైలిలో వ్యవహరిస్తూ ఉన్నతాధికారులు మరియు ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. గీసుగొండ పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా, ఆయన నేతృత్వంలో స్టేషన్ పరిధిలో నేరాల రేటు 25 శాతం తగ్గడం గమనార్హం.
విధుల్లో చేరిన తొలి వారంలోనే లారీ అసోసియేషన్ వర్గాల మధ్య ఉన్న తీవ్ర వివాదాన్ని, అలాగే చింతలపల్లికి గూడ్స్ షెడ్ తరలింపు సమయంలో పాత, కొత్త హమాలీ సంఘాల మధ్య తలెత్తిన విభేదాలను ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో చర్చించి సామరస్యంగా పరిష్కరించారు. కాంగ్రెస్ నాయకుడు అడుప మహేష్‌పై పెట్రోల్ పోసి హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడు పత్తి కుమార్‌తో పాటు మరో ఏడుగురిని వేగంగా అరెస్టు చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. పునేల్ గ్రామంలో గర్భిణీ భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలను స్విమ్మింగ్ పూల్‌లో ముంచి హత్య చేసిన కేసులోనూ, మిల్స్ కాలనీ పరిధిలో అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాను పట్టుకోవడంలోనూ దర్యాప్తు బృందంలో సీఐ విశ్వేశ్వర్ కీలక పాత్ర పోషించారు.
కేసులు నమోదు చేయడమే కాకుండా, సర్పంచ్ ఎన్నికలు మరియు కొమ్మాల జాతర సందర్భంగా బందోబస్తు నిర్వహించి శాంతిభద్రతలను కాపాడారు. సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ నివారణతో పాటు యువత మత్తు పదార్థాల బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పోలీస్ స్టేషన్ మౌలిక వసతుల మెరుగుదలకు కృషి చేస్తూ, ఫిర్యాదుదారుల సమస్యలను శ్రద్ధగా వింటూ చట్టపరిధిలో పరిష్కరిస్తున్న సీఐ విశ్వేశ్వర్ సేవలను పలువురు అభినందిస్తున్నారు.

# 'ఎన్ హెచ్ ఎం' ఉద్యోగుల ధర్నాకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు

?(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 24, 2026)

?తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ హనుమకొండ కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మొక్కిరాల జనార్దన్‌రావు, పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.
?ఈ సందర్భంగా మొక్కిరాల జనార్ధన్‌రావు మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ఎన్



హెచ్ ఎం ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 78 క్యాడర్లలో పనిచేస్తున్న 17,000 మందికి పైగా ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, దీర్ఘకాలంగా సేవలందిస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం జేఏసీ ప్రతినిధులతో తక్షణమే చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు.
?అలాగే కందుకూరి నరేష్ మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులు తమ హక్కుల కోసం నిరాహార దీక్ష చేపట్టాల్సిన పరిస్థితి రావడం పట్ల ప్రభుత్వం స్పందించాలని కోరారు. 78 క్యాడర్లలో పనిచేస్తున్న 17,000 మంది ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న జీతాలు, బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రతి నెలా ఐదో తేదీలోపు వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వార్షిక ఇంక్రిమెంట్లు, బోనస్, బదిలీ సౌకర్యాలు, ప్రసూతి సెలవులు, పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించి ఉద్యోగులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.
?ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరపాక ప్రభాకర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హనుమకొండ సాంబయ్య, పార్లమెంటు ఉపాధ్యక్షుడు బర్ల యాకూబ్, వాణిజ్య విభాగం నాయకుడు ఎలగందుల రవీందర్ గుప్తా, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ నాయకుడు పిట్టల శ్రీనివాస్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు మరిగిద్దె రాజేశ్వర్‌రావు, దామెర మండల అధ్యక్షుడు నల్లా రవి తదితర టీడీపీ నాయకులు పాల్గొని ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు

?(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 24, 2026)

?ఆత్మకూరు మండలంలో ఇటీవల మృతి చెందిన ఉప్పుల లింగమూర్తి, గంటా ప్రమీల మరియు పెంచికలపేట గ్రామానికి చెందిన పసుల లక్ష్మీనర్సు కుటుంబాలను డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు పరామర్శించారు. వారి స్వగృహాలకు వెళ్లిన ఆయన, కుటుంబ సభ్యులను కలిసి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు.
?ఆప్తులను కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, బాధిత కుటుంబాలకు తన సానుభూతిని వ్యక్తం చేసి ఆర్థిక సహాయం అందజేశారు.







?ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, దామెర అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, మాజీ జడ్పీటీసీ టీంగిలికారి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, జిల్లా నాయకులు వంగాల బుచ్చిరెడ్డి, సముద్రాల రవి, మామునూరి శ్రీనివాస్, పీసాల సాంబయ్య, జక్కుల మహేందర్, జిట్టె మధు, బూర దశరథం, బలభద్ర కైలాసపతి, పాయిరాల రాజేందర్, వేల్పుగొండ రవి, ఉప్పుల కుమార్ మరియు మృతుల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సమాచారం పట్టా పట్టా భద్రులందరికి

తెలంగాణలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోండి.
నల్గొండ - ఖమ్మం - వరంగల్ జిల్లాలలో ఉన్న డిగ్రీ ఉత్తీర్ణత 1-11-2023 నాటికి పూర్తి అయినవాళ్లు అర్హులు.
చివరి తేదీ :- 6-11-2026
మీ వజ్రాయుధమైన ఓటు హక్కు కోసం ఆన్లైన్ చేసుకోండి
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ లింక్:
ఫ్ట్రజూం://ఎివశీంవతీఎం౭.వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.ఱఅ/మీాజ/ఖీశీతీఎ18.ఖంజూఞ
మీ
కట్టెబోయిన అనిల్ కుమార్
ఏకే ఫౌండేషన్ చైర్మన్ ఒ హైకోర్టు న్యాయవాది
నాగార్జునసాగర్ నియోజకవర్గం




# ?20 కోట్లతో తెలంగాణ ప్రాచీన శిల్పకళా వైభవానికి, నిర్మాణ విజ్ఞానానికి ప్రతీకగా నిలిచిన పానగల్ ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధి.

లికాంతి, నీడల అద్భుత సమన్వయంతో శివలింగంపై నిరంతరం ఛాయ పడేలా నిర్మించిన ఈ అపురూప ఆలయాన్ని ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి సహకారంతో ఛాయా సోమేశ్వరాలయానికి యునెస్కో గుర్తింపు సాధించే దిశగా కృషి చేస్తాం రోడ్లు భవనాలు శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి



# ఐఐటీలో సీటు సాధించిన ఉమేష్ చంద్రకు ఆర్థిక సహాయం అందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డిగారు.



తేదీ: 24-10-2026 **తొర్రూరు, మహబూబాబాద్ జిల్లా.**
తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన చెరుకు లక్ష్మి, సంజీవ గార్ల కుమారుడు ఉమేష్ చంద్ర మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ ఐఐటీలో సీటు సాధించిన సందర్భంగా వారి తల్లిదండ్రులకు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గారు ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా ఉమేష్ చంద్ర తన ఉన్నత చదువులను పూర్తి చేసుకునే వరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తిరుపతి రెడ్డి హామీ ఇచ్చారు. విద్యార్థి భవిష్యత్తుకు అండగా నిలుస్తూ, ఉన్నత విద్యను ప్రోత్సహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు ఉమేష్ చంద్ర భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి తన తల్లిదండ్రులకు తొర్రూరు పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వారితో పాటు దొంతోజు కిరణ్ వంశీ పాల్గొని ఉమేష్ చంద్రని అభినందించడం జరిగింది.



ఎమ్ ఆర్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రం లో ముఖ్య నాయకుల సమావేశం చేసుకొని సూర్యాపేట నియోజకవర్గంలో నాలుగు మండలాలు టౌన్ మున్సిపాలిటీ పరిధిలో ఎమ్ ఆర్ పి ఎస్ నిర్మాణ కమిటీలు వేయుటకు జిల్లా ఇన్చార్జి మేళ్లచెరువు ముక్కంటి అధ్యక్షతన ఇన్చార్జిలుగా నియమించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ పాల్గొన్నారుఆత్మకూర్ ఎస్ మండలానికి. కనుకు జానయ్య మాదిగ.. పెనుపహెడ్ మండలానికి. ఒగ్గు వినోద్. సూర్యాపేట రూరల్ మండలానికి.. చింత లింగయ్య.. చివేముల. మండలానికి ఏర్పుల అమ్మయ్య. గూడపూరి ఉపేందర్ మొండి కత్తి లింగయ్య ఇన్చార్జిల్గా నియమించడం జరిగింది.



29వ డివిజన్ లైన్ వాడ కు చందిన అలీ వివాహం లో పాల్గోని శుభకాంక్షలు తెలియచేసిన మాజీ కౌన్సిలర్ మహమ్మద్ ఇంతియాజ్ అలీ గారు ఈ వేడుకలో పాల్గొన్న 29వ డివిజన్ బంధుమిత్రులు జాకీర్, అలీమ్, నదీమ్, ఇర్ఫాన్, జహీర్

# దారి ఎలా ఉన్నా...దాటగలను అన్న ధైర్యం నాది



పరిస్థితులు ఎలా ఉన్నా పడిపోవద్దు అన్న పట్టుదల నాది
ఈరోజు కాకపోయిన రేపు నాది అన్న నమ్మకం నాకుంది ప్రజలే ప్రాణంగా ప్రజలే ధ్యేయంగా ముందుకు సాగుతున్న

నాగార్జునసాగర్ బహుజన ముద్దు బిడ్డ యంగ్ అండ్ డైనమిక్ లీడర్

కట్టెబోయిన అనిల్ కుమార్ గారు



# అమరుల స్ఫూర్తితో రక్తదానం.. ప్రాణదానంతో సమానం

### రక్తదానానికి యువత ముందుకు రావాలి: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ, అక్టోబరు 24 ( అన్వేషనేత్రం):పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నల్లగొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర సమయాల్లో రక్తం అందక ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని రక్తదానం ద్వారా కాపాడవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించి అమరులైన పోలీసుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకమని ఎస్పీ పేర్కొన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాల ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణాలు నిలబెట్టే అవకాశం కలుగుతుందన్నారు.
ప్రమాదాల్లో గాయపడినవారు, శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులు, ప్రసవ సమయంలో అధిక రక్తస్రావంతో బాధపడే మహిళలు, ఇతర అత్యవసర వైద్యం పొందేవారికి రక్తం ఎంతో





అవసరమని వివరించారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, అవసరమైన సమయంలో సకాలంలో రక్తం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్తదానం సమాజానికి సేవ చేయడంతోపాటు మానవత్వాన్ని చాటుకునే గొప్ప అవకాశమని అన్నారు.
యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని, రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి అవగాహన పెంచాలని ఎస్పీ సూచించారు. ఆరోగ్యంగా ఉన్న అర్హులు వైద్యుల సూచనల మేరకు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. ఒకరు ఇచ్చే రక్తం మరొకరి కుటుంబంలో ఆనందాన్ని నింపడంతోపాటు కొత్త ఆశను కలిగిస్తుందని పేర్కొన్నారు.అమరుల స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన అమ్మ ఫౌండేషన్ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, యువతను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమాజ సేవ పట్ల యువత చూపుతున్న ఆసక్తి అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, ప్రత్యేక విభాగం డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, సీఐలు ఆదిరెడ్డి, నాగరాజు, శ్రీను నాయక్, మంజుల, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సంతోష్, సూరపు నాయుడు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, అమ్మ ఫౌండేషన్ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## పార్టీ శ్రేణులకు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పిలుపు

నల్లగొండ, అక్టోబరు 24 ( అన్వేషనేత్రం): నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. నల్లగొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం ఇందిరాభవన్‌లో శనివారం నిర్వహించిన నల్లగొండ నియోజకవర్గస్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఓటరు నమోదుపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో మంత్రుల ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా కరవు పరిస్థితులు నెలకొన్నాయని శంకర్ నాయక్ తెలిపారు. ఈ పరిస్థితులను ఆసరాగా చేసుకుని ప్రతిపక్షాలు



ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమర్థంగా తిప్పికొట్టాలని సూచించారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లగొండ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, పేద ప్రజలకు మంత్రి ఎల్లప్పుడూ అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పారు. నల్లగొండ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన పానగల్ ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధికి సైతం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.20 కోట్లు మంజూరు చేయించారని పేర్కొన్నారు.






ఈరోజు తొర్రూరు పట్టణ వాస్తవ్యులు కల్లూరి మౌనిక శరత్ బాబు ల ఏకైక పుత్రిక చిరంజీవి లాస్య నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ మహోత్సవ వేడుకలో పాల్గొని చిరంజీవి లాస్య ను ఆశీర్వదించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు వారి వెంట మాజీ వార్డ్ మెంబర్ కల్లూరి కుషాల్ గారు, కల్లూరి ఈశ్వర్ గారు మరియు శ్రీనివాస్ గారు తదితరులు చిరంజీవిని ఆశీర్వదించడం జరిగింది.



రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గిరెడ్డి మహేందర్ రెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిడిపి మాజీ చైర్మన్ కారంగుల అశోక్ రెడ్డి గారు మరియు తిప్పాపూర్ సాయి రెడ్డి గారు సన్మానించడం జరిగింది.

# అధ్వానంగా మారిన పారిశుద్ధం



పోతునూరు గ్రామంలో స్టేజ్ దగ్గర ఉన్నటువంటి పారిశుద్ధం చేయక రోడ్లమీద రోడ్ల ఇరువైపులా చెత్త పోయడం జరుగుతుంది గ్రామంలో ఉన్నటువంటి గ్రామ ప్రజలకు విష జ్వరాలు, డెంగీ మలేరియా, వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి గ్రామపంచాయతీ ట్రాక్టర్ గత పది నెలల నుంచి చెత్త స్వీకరణ చేయట్లేదు కావున అధికారులు ఇట్టి విషయాన్ని పట్టించుకోవాల్సిందిగా గ్రామ యువకులు కోరుకుంటున్నారు.

ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి మనమందరం కృషి చేద్దాం
పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు మనందరి బాధ్యత. ప్రతి చిన్నారికి రక్షణ కల్పిస్తూ, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం..పోలియో రహిత భారతదేశమే మన లక్ష్యం

మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్






RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



## ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదు

వచ్చే ఏడాది భారత్ వేదికగా జరిగే వన్డే క్రికెట్ వరల్డ్ కప్ పై టీమిండియా కెప్టెన్ శుభ్ మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిన్న వెస్టిండీస్ తో జరిగిన మూడో వన్డేలో భారత్ ఓటమి పాలైన నేపథ్యంలో గిల్.. వచ్చే వరల్డ్ కప్ లో జట్టు కూర్పుపై ఈ వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్ కప్ కోసం టీమ్ లో ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదని, త్వరగా కుదురుకోవాల్సి ఉందని జట్టులో ఆటగాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. విండీస్ తో సిరీస్ గెల్చుకున్నా, మూడో వన్డేలో ఓటమి తర్వాత గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిజాయితీగా చెప్పాలంటే, ప్రయోగాలు చేయడానికి అంత సమయం లేదన్నాడు. తాము ఆడాలనుకుంటున్న జట్టు కూర్పుతోనే బరిలోకి దిగాలని అనుకుంటున్నట్లు వెల్లడించాడు. తదుపరి సిరీస్ నాటికి తమకు కావాల్సిన ఆటగాళ్లందరూ అందుబాటులోకి వస్తారని ఆశిస్తున్నానని గిల్ తెలిపాడు. ప్రపంచ కప్‌లో తాము ఏ కూర్పుతో ఆడాలనుకుంటున్నామో, ఆ కూర్పుతోనే ఆడటం ప్రారంభించాలనుకుంటున్నామని తేల్చిచెప్పేశాడు. వాస్తవానికి విండీస్ తో సిరీస్ జరుగుతున్న సమయంలోనే 2026 ఆసియా క్రీడలు కూడా జరగడంతో, ఆ జట్టులో సభ్యుడిగా ఉన్న టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. అలాగే గాయం కారణంగా హార్దిక్ పాండ్యా కూడా జట్టుకు అందుబాటులో లేడు. వివిధ కారణాల వల్ల ఆటగాళ్లు జట్టుకు దూరమవ్వడం నిరాశ కలిగించే విషయమని గిల్ అభిప్రాయపడ్డాడు. దీంతో రాబోయే సిరీస్ లకు బుమ్రా, హార్దిక్ లను జట్టులోకి తీసుకుని ఆడించేందుకు గిల్ సిద్ధమవుతున్నాడు.

## మరో సిరీస్ నుంచి హార్దిక్ పాండ్యా అవుట్

ఆస్ట్రేలియా ఎ జట్టుతో పుదుచ్చేరి వేదికగా జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత ఎ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తాజా గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. అతని స్థానంలో ముంబైకి చెందిన సూర్యాంశ్ షెడ్గె ఎంపికయ్యాడు. ఈ నెల 6, 9, 11 తేదీల్లో టీమిండియా ఏ- ఆస్ట్రేలియా ఏ జట్ల మధ్య ఈ మ్యాచ్ లు జరుగనున్నాయి. తన సత్తా నిరూపించుకోవడానికి షెడ్గెకు సువర్ణావకాశాన్ని లభించినట్టయింది. హార్దిక్ పాండ్యాను వరుస గాయాల బెడద వదలట్లేదు. బెంగళూరు నేషనల్ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ టెస్ట్ సందర్భంగా అతని కుడి పిక్క భాగంలో తీవ్ర అసౌకర్యం తలెత్తింది. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐ స్కానింగ్‌లో అతనికి మైల్డ్ ఇంట్రామెడుల్లరీ ఎడెమా సమస్య ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఫలితంగా.. రాబోయే న్యూజిలాండ్ పర్యటనకు సైతం అతను ఎంపిక కావడం అనుమానమే. ఈ సిరీస్ కంటే ముందే పూర్తి ఫిట్‌నెస్ సాధించి జాతీయ జట్టులోకి తిరిగి రావాలనే పాండ్యా సుదీర్ఘ నిరీక్షణకు మళ్లీ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హార్దిక్ పాండ్యాతో పాటు హర్షిత్ రాణా కూడా ఇప్పట్లో కోలుకోవడం కష్టంగానే కనిపిస్తోంది. గాయం కారణంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో ఉంటోన్నాడీ ఫాస్ట్ బౌలర్. దీనివల్ల ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్ సిరీస్ లను చేజార్చుకోవాల్సి వచ్చింది. ఆసియా గేమ్స్ కూ దూరం అయ్యాడు. ప్రస్తుతం అతని ఫిట్ నెస్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే న్యూజిలాండ్ పర్యటనకు కూడా అందుబాటులో ఉండకపోవచ్చని చెబుతున్నారు.అటు షెడ్గె కూడా కొంతకాలం పాటు గాయాలతో సతమతం అయ్యాడు. కండరాల నొప్పితో ఇబ్బంది పడ్డాడు. దేశవాళీ టోర్నీలకు దూరం అయ్యాడు. బెంగళూరులో బీసీసీఐకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో గడిపాడు. తాజాగా అతను పూర్తి ఫిట్ నెస్ సాధించడంతో బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తుది పరీక్షల అనంతరం పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు నిర్ధారణ కావడంతో నేరుగా పుదుచ్చేరిలో ఉన్న భారత-ఎ తో చేరాడు. ఈ ఏడాది ఐర్లాండ్, ఇంగ్లాండ్, జింబాబ్వే పర్యటనల్లో భారత్ తరఫున మూడు అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడాడు సూర్యాంశ్. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. శ్రీలంకలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లోనూ భారత్ 'ఎ' తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడీ ఆల్ రౌండర్. అక్కడ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి అయిదు మ్యాచ్‌ల్లో 147 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా తరహాలోనే బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ రాణించే సత్తా అతనికి ఉంది.





RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA




## వారణాసిలో మరో సర్‌ప్రైజ్..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## అతనికి నేను ఒకే చెప్పేశా..

టాలీవుడ్‌లో కథానాయికగా అడుగుపెట్టి దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న నటి అనుష్క శెట్టి. గ్లామర్ పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత నటనకు ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ముఖ్యంగా అరుంధతి, బాహుబలి, రుద్రమదేవి, భాగమతి వంటి సినిమాలు అనుష్కకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చాయి. అయితే సినిమాల్లో ఎంత పాపులారిటీ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత విషయాల విషయంలో మాత్రం అనుష్క చాలా ప్రైవేట్‌గా ఉంటారు. తన వ్యక్తిగత జీవితం గురించి పెద్దగా మాట్లాడేందుకు ఇష్టపడని ఈ స్వీటీ.. అప్పుడప్పుడు ఇంటర్వ్యూల్లో తన జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటుంటారు. అలాంటి ఓ సందర్భంలో ఆమె చెప్పిన చిన్ననాటి ప్రేమ జ్ఞాపకం ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్న అనుష్క.. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నట్లు సమాచారం. ఓ అబ్బాయి తన దగ్గరకు వచ్చి నేరుగా 'ఐ లవ్ యు' అని చెప్పాడట. అయితే అప్పటికి ప్రేమ అంటే ఏమిటో, 'ఐ లవ్ యు' అనే మాటకు అసలు అర్థం ఏమిటో కూడా తనకు తెలియదని అనుష్క చెప్పుకొచ్చారు. ఆ మాట విన్న వెంటనే ఏం చేయాలో తెలియక అమాయకంగా 'సరే' అని చెప్పేశానని నవ్వుతూ గుర్తుచేసుకున్నారు. చిన్న వయసులో జరిగిన ఆ సంఘటనను ఇప్పుడు తలుచుకుంటే చాలా అమాయకంగా, అందంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. తన బాల్యంలో మిగిలిపోయిన మధురమైన జ్ఞాపకాల్లో అదొకటని చెప్పడంతో.. అనుష్క అభిమానులు కూడా ఈ విషయాన్ని ఆసక్తిగా షేర్ చేస్తున్నారు.అనుష్క వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో రకరకాల వార్తలు, ఊహాగానాలు వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఆమె వివాహం ఎప్పుడు జరుగుతుంది.? ఎవరిని పెళ్లి చేసుకోబోతున్నారు.? అనే ప్రశ్నలు అభిమానుల్లో చాలాకాలంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ఓ పాన్ ఇండియా హీరోతో అనుష్కకు ప్రేమ సంబంధం ఉందంటూ గతంలో పలు సందర్భాల్లో వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే అలాంటి ప్రచారాలపై ఇద్దరూ పలుమార్లు స్పందిస్తూ తాము మంచి స్నేహితులమని స్పష్టం చేసిన సందర్భాలు ఉన్నాయి. సినిమాల్లోకి రాకముందు అనుష్క ముంబైలో యోగా శిక్షకురాలిగా పనిచేశారు. ఆ సమయంలో దర్శకుడు పూరీ జగన్నాథ్ దృష్టిలో పడటంతో.. నాగార్జున హీరోగా తెరకెక్కిన 'సూపర్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత వరుస సినిమాలతో దూసుకుపోతుంది.






Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434